

# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

40 వసంతాల తెలుగుదేశం




# సంక్రాంతి శుభాకాంక్షలు

తెలుగు సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి. పాడిపంటలు, పసిడిరాశులతో పల్లెసీమలు కళకళ లాడాలి. రైతన్నల మోములో సంతోషం వెల్లివిరియాలి. తెలుగువారు ప్రపంచంలో ఎక్కడున్నా ఈ సంక్రాంతి వారి జీవనయానంలో నూతన కాంతి నింపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. మాతృమూర్తులకు, మాతృభూమికి మీరు గర్వకారణం అయ్యేలా ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షిస్తూ ..

సదా మీ శ్రేయస్సు కాంక్షించే

మీ

చంద్రబాబు నాయుడు





# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు





Voice of the leader

చంద్రబోస్ గారి పాట, దానిపై ఇంగ్లీష్ న్యూస్ ఛానల్‌లో తెలుగులో అక్షిత మాట, అద్భుతం, అభినందనీయం.



వాతావరణం

31°

| సోమ | మంగళ | బుధ |
|---|---|---|
| 33° | 32° | 31° |

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH



# మీకోసమే నేను

## పర్వదిన సందేశంలో చంద్రబాబు

> "తెలుగుదేశం ప్రభుత్వం ప్రజాహితం కోసం పని చేసింది. నాడు జన్మభూమి కార్యక్రమం పెట్టి గ్రామాల అభివృద్ధిని ప్రోత్సహించాం. ఇతర ప్రాంతాల్లో స్థిరపడిన వారిని గ్రామాలకు రప్పించి అభివృద్ధిలో భాగస్వాముల్ని చేశాం. - చంద్రబాబునాయుడు

కొంతమంది నేటి కోసమే బతుకుతారు. మరికొందరు రేపటి కోసం బతుకుతారు. కానీ నేను మీ భవిష్యత్ కోసమే బతుకుతాను అని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు వెల్లడించారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని తన స్వగ్రామమైన నారావారి పల్లెకు కుటుంబ సభ్యులతో సహా వెళ్ళిన చంద్రబాబు శనివారం భోగిమంటల అనంతరం తెలుగు ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ సందేశమిచ్చారు. రాయలసీమకు పూర్తిస్థాయిలో న్యాయం చేస్తా. సీమబిడ్డగా అది నా బాధ్యత. అని వెల్లడించారు. అదేవిధంగా వెనుకబడిన వర్గాలు అత్యధికంగా వుండే ఉత్తరాంధ్రను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తానని చెప్పారు. నేను నాకోసం పోరాడటం లేదు. రాష్ట్రం కోసం పోరాడుతున్నాను. నాబాధ్యతగా నేను పోరాటం చేస్తాను. ప్రజలు తమ బాధ్యతను నిర్వర్తించాలి అని చంద్రబాబు పిలుపునిచ్చారు. సిఎం జగన్‌కు పోలీసులు వుంటే, తనవెనుక అయిదుకోట్లమంది ప్రజలు వున్నారని చెప్పారు. ప్రభుత్వం తీసుకువచ్చిన నల్లచట్టాలను భోగిమంటలలో దగ్ధం చేసినట్టుగానే రాష్ట్రంలో సైకో పాలన పోవాలని ప్రజలంతా కోరుకోవాలన్నారు. టీడిపి హయాంలో ఐటి రంగాన్ని ప్రోత్సహించిన ఫలితంగా యువత వివిధ దేశాలలో రాణిస్తున్నారని చెప్పారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలు ఎక్కువమంది పిల్లల్ని కనాల్సిన అవసరముందని, అప్పుడే దేశంలో యువత నిష్పత్తి సరితూగుతుందని చెప్పారు. పస్తుతం రాష్ట్రంలో పరిస్థితులు దారుణంగా వున్నాయని, ప్రజావేదిక విధ్వంసంతో ప్రారంభం అయిన సైకో పాలంలో అన్నివర్గాలు నష్టపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో పెట్రో ధరలు, విద్యుత్ ఛార్జీలు, నిత్యావసర ధరలు, ఇంటిపన్ను, చెత్త పన్ను అత్యధికంగా వున్న రాష్ట్రం ఏపి మాత్రమే అన్నారు. దేశంలో సంక్షేమానికి నాంది పలికింది తెలుగుదేశం పార్టీయే నని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలో పరిస్థితులు 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' అనుకునే విధంగా మారిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రశ్నించే వారిపై కేసులు పెడుతుందన్నారు.

LISTEN WATCH

అభిప్రాయం

సంక్రాంతి కానుకను ప్రభుత్వం రద్దుచేయడం, టీడిపిపై కక్ష సాధింపులో భాగమనుకుంటున్నారా?



| అవును | కాదు | చెప్పలేం |
|---|---|---|
| 92% | 4% | 4% |

రేపటి ప్రశ్న : రాష్ట్రంలో రైతన్నలు సంతోషంగా లేరన్న చంద్రబాబు వ్యాఖ్యలతో ఏకీభవిస్తారా?

సంక్రాంతి శుభాకాంక్షలు



చైతన్యరథం పత్రికను ఆదరిస్తున్న తెలుగుదేశం పార్టీ కుటుంబసభ్యులు అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు. మీ ఆదరాభిమానాలతో సరికొత్త హంగులు, ఆధునాతన సాంకేతిక సొబగులతో ఈ పత్రికను మీ ముందుకు తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. సదా మీ సహకారాన్ని, ఆదరాభిమానాలను కోరుకుంటూ..

మీ
చైతన్యరథం టీం

LISTEN MORE

చైతన్య దీపిక



## పెద్దిరెడ్డీ నిన్ను వదలను: చంద్రబాబు

పండుగపూట మా కార్యకర్తలను జైల్లో పెట్టావ్. భవిష్యత్‌లో నువ్వు ఎక్కడ వుంటావో ఊహించుకో. ఈ భూమిపై ఎక్కడున్నా తీసుకొస్తా. వదలను. ఇంతవరకు నా సున్నితత్వం చూశారు. ఇకపై నా కాఠిన్యం చూస్తారు అని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిపై తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు విరుచుకుపడ్డారు. నారావారిపల్లెలో భోగి మంటలు వేసిన అనంతరం చంద్రబాబు తన ప్రసంగంలో పెద్దిరెడ్డిని తీవ్రస్థాయిలో హెచ్చరించారు. దుర్మార్గాలు చేస్తున్న ప్రతి ఒక్కరి లెక్కలు తాను రాసిపెడు తున్నానని చంద్రబాబు చెప్పారు. పవన్ కళ్యాణ్ మీద వైసీపీ నాయకులు కుక్కల్లా దాడి చేస్తున్నారని ఆరోపించారు. సభ్యత లేకుండా విమర్శలు చేస్తున్నారని చెప్పారు. ఈ విధంగా ప్రవర్తించే సైకోలంతా ఏడాది తరువాత ఇక్కడే వుంటారా? పారిపోతారా? అని ప్రశ్నించారు.


ఉత్తరాంధ్ర పేజీ 2



జీవో నెం.1 ప్రతుల దగ్ధం

రాష్ట్రీయం పేజీ 7



చీకటి జీవో వెంటనే రద్దు చేయాలి: నిమ్మల

తెలంగాణ పేజీ 14



తెలంగాణలో టిడిపి పునర్నిర్మాణం

ప్రత్యేకం పేజీ 15



నారావారిపల్లెలో సంక్రాంతి శోభ

చైతన్యరథం

https://www.telugudesam.org/



ఆనందంగా ఉండాల్సిన పండగవేళ ప్రజలు నిరాశలో ఉన్నారు. రాష్ట్రంలో వ్యవస్థలన్నీ అవినీతిమయమయ్యాయి. వైసీపీ నేతల ఇసుక మాఫియాతో నిర్మాణ రంగం కుదేలు.

- అశోక్ గజపతిరాజు, కేంద్ర మాజీ మంత్రి

సంప్రదాయం

పండగ టైం

## టీడిపి ఆఫీసులో వేడుకగా భోగి, సంక్రాంతి

విశాఖలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో భోగీ, సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. తెలుగు తమ్ముళ్లు సంప్రదాయ దుస్తులు ధరించి వేడుకల్లో పాల్గొన్నారు. భోగి మంట వేసి జీఓ-నెం 1 కాపీలను ఆ మంటలో వేసి తగలబెట్టి నిరసన తెలిపారు. విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, విశాఖ దక్షిణ నియోజవర్గ ఇన్చార్జ్ గండి బాబ్జి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

తెలుసుకోండి

## హైకోర్టు తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు

ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కి ప్రతిపక్షాలను నిరోధించేందుకు కుట్రపూరితంగా ప్రభుత్వం జీవో నెంబర్ -1 జారీ చేసిందని ఆరోపిస్తూ ఆ జీవో కాపీలను పలువురు టీడిపి నాయకులు భోగిమంటల్లో దహనం చేశారు. నక్కపల్లి మండలం గొడిచెర్ల గ్రామంలో శనివారం ఉదయం మాజీ వైస్ ఎంపీపీ వైబోయిన రమణ జీవో కాపీలను భోగి మంటల్లో దహనం చేసి నిరసన తెలియజేశారు. హైకోర్టు తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు అన్నారు.

ఇదేం పాలన

## వైసిపి ప్రభుత్వం గిరిజనులకు చేసిందేమీలేదు

కొమరాడ మండలం కుంతేసు, గొల్లిమ గ్రామాల్లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి నిర్వహించారు. కురుపాం నియోజకవర్గ టీడిపి ఇన్చార్జి తోయక జగదీశ్వరి హాజరయ్యారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగేళ్లయినా గిరిజనులకు చేసిందేమీ లేదని, కనీసం ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయలేదని, ఉన్న పెన్షన్లను తొలగించిందన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడిపి జెండా ఎగురుతుందని, చంద్రబాబు సీఎం అవుతారన్నారు.



# భోగిమంటల్లో జీఓ నెం.1 కాపీలు దహనం

- త్వరలోనే సైకో పాలన చరమగీతం
- టీడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజబాబు

భీమిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో భీమిలి నియోజకవర్గం టీడిపి ఇంచార్జ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోరాడ రాజబాబు ఆధ్వర్యంలో భోగి సంబరాలను జరుపుకున్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న మూర్ఖపు చర్యలు, చీకటి జీవోల (జీవో నెం-1) ప్రతులను భోగి మంటలో వేసి ఈ సైకో పాలనను అంతమొందించాలని జగన్ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రశ్నించకూడదనే ప్రభుత్వం విధానమని, అవినీతిని ప్రశ్నించకుండా ఉండేందుకు ఇలాంటి జీఓలను తెరపైకి తెచ్చిందని రాజబాబు విమర్శించారు. త్వరలో వైసిపి పాలనకు చరమగీతం పాడాలని, వచ్చే ఎన్నికల్లో టీడిపికి పట్టం కట్టి, చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు. భీమిలి నియోజకవర్గం టీడిపి శ్రేణులు రాష్ట్ర కార్యదర్శి గంట నూకరాజు, భీమిలి రూరల్ మండల అధ్యక్షులు పార్లమెంట్ రైతు ప్రధాన కార్యదర్శి డి ఏ ఎన్ రాజు మూడో వార్డు కార్పొరేటర్ గంట అప్పలకొండ ఒకటో వార్డు అధ్యక్షులు తమ్మిన సూరిబాబు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రం బాగుపడాలంటే సైకో ప్రభుత్వం పోవాలి: అయ్యన్న

రాష్ట్రం బాగుండాలంటే సైకో పోవాలని మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు అన్నారు. శనివారం ఉదయం నర్సీపట్నంలో ప్రజల్ని ఇబ్బంది పెట్టే జీవో నెంబరు 1 అంటూ కాపీలను భోగి మంటల్లో వేసి తగులబెట్టారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి అరాచకాలు పెరిగిపోయాయన్నారు. వాటిని నిరోధించాలని సంక్రాంతి సందర్భంగా భగవంతుణ్ణి కోరుకుంటున్నామన్నారు. రాక్షస పాలన అంతమవ్వాలని భోగి మంట సాక్షిగా అందరూ కోరుకోవాలన్నారు. రాష్ట్రంలో బ్రిటీషు నాటి జీవోలో కొన్ని మార్పులు చేసి తెరపైకి తెచ్చారని ఆరోపించారు.

పిలుపు

### రాక్షస పాలనకు చరమగీతం

రాష్ట్రంలో జరుగుతున్న అవినీతిపై మాట్లాడకూడదనేదే ప్రభుత్వ అభిప్రాయమని అయ్యన్న పేర్కొన్నారు. త్వరలో ఈ రాక్షస పాలనకు చరమగీతం పాడాలని, వచ్చే ఎన్నికల్లో చంద్రబాబును మళ్లీ ముఖ్యమంత్రి చేయాలని విజ్ఞప్తి చేశారు.



## స్పందన చూసి తట్టుకోలేకే చీకటి జీవో జారీ

యలమంచిలి నియోజకవర్గం, రాంబిల్లి మండలం, పంచదార్ల గ్రామంలో మాజీ ఎంపీపీ లక్ష్మీ, టీడిపి మండల అధ్యక్షులు వసంతవాడ వెంకటేశ్వరరావు (దినుబాబు) ఆధ్వర్యంలో ప్రభుత్వం జారీ చేసిన జీఓ నెం.1 కాపీని శనివారం భోగిమంటల్లో దహనం చేశారు. మండల టీడిపి అధ్యక్షుడు దినుబాబు మాట్లాడుతూ, చంద్రబాబు సభలకు వస్తున్న జనాన్ని చూసి తట్టుకోలేక ప్రభుత్వం తెచ్చిన జీవోను భోగి మండటల్లో దహనం చేశామని, ఈ విధంగానే వైసిపి ప్రభుత్వాన్ని కూడా తొందరలోనే భోగిమంటల్లో వేసే రోజు దగ్గరలోనే ఉందని అన్నారు. సైకో పోవాలి సైకిల్ రావాలి అని ప్రజలంతా కోరుకుంటున్నారని, రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీ విజయం తథ్యమన్నారు. చంద్రబాబు మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని జోస్యం చెప్పారు. ఈసందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు , భోగి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



LISTEN

శ్రీకాకుళం జిల్లా, నిమ్మాడలో టీడిపి రాష్ట్రఅధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు, ఎంపీ రామ్మోహన్ నాయుడు, ఇతర నాయకులు, కార్యకర్తలు కలిసి ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెం.1ను దహనం చేశారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/

ధరలు అనూహ్యంగా పెంచేసి సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్న వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు. ఎవరిని కదిపినా కష్టాల కన్నీళ్లే.
- పిల్లి అనంతలక్ష్మి, కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే



# ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతున్న గన్ని వీరాంజనేయులు

-చానమిల్లిలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి
-సమస్యల పరిష్కారానికి హామీ

జిల్లావ్యాప్తంగా టిడిపి ఏలూరు పార్లమెంటు అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు గ్రామగ్రామాన ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ పార్టీ సూచించిన 14 అంశాలపై సమాధానాలను తెలుసుకుంటున్నారు. సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరిస్తామని హామీ ఇస్తున్నారు. నిడమర్రు మండలం చానమిల్లి పంచాయతీలో జరిగిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో గన్ని పాల్గొన్నారు. అనంతరం రచ్చబండ కార్యక్రమంలో పాల్గొని గ్రామంలో సమస్యలను తెలుసుకున్నారు.



LISTEN

నిడమర్రు మండలం చానమల్లిలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో ముత్యాల వెంకటేశ్వరరావు, సత్తినీడి నాని, మందలపర్రు బుజ్జి, ముప్పాల కరుణాకర్, యర్రంశెట్టి కృష్ణ, ఆదిరెడ్డి చంద్రరావు, పత్తేపురం నెహ్రూ తదితరులు

## రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం చంద్రబాబుతోనే సాధ్యం

వైసిపి పాలనలో అస్తవ్యస్తమైన రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చక్కదిద్ది రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం చంద్రబాబుకే సాధ్యమని కైకలూరు మాజీ ఎమ్మెల్యే జయమంగళ వెంకట రమణ అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని కొండంగి, గర్భాయిపాలెం గ్రామాలలో మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రాన్ని అన్ని విధాల దివాలా తీయించిందని విమర్శించారు. జె టాక్స్‌తో ఆక్వారంగాన్ని పూర్తిగా నాశనం చేశారని అన్నారు.

నిరసన

### భాస్కరరావు పేటలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి

ప్రజలకు నష్టం చేకూర్చే ప్రభుత్వం దేశంలో మరి ఎక్కడ చూడలేదని కలిదిండి మండల టిడిపి మండల అధ్యక్షుడు పోకల జోగిరాజు అన్నారు. కైకలూరు నియోజకవర్గం కలిదిండి మండలం భాస్కరరావుపేట గ్రామంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు.

కలసి మెలసి

### సంక్రాంతి సంబరాల్లో బొరగం శ్రీనివాసరావు

బుట్టాయగూడెం మండలం, నూతిరామన్నపాలెం పంచాయతీ, చంద్రాయగుడెం గ్రామంలో జరిగిన సంక్రాంతి సంబరాల్లో పాల్గొనేందుకు వెళ్లిన నియోజకవర్గం కన్వీనర్ బొరగం శ్రీనివాసులుకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం గ్రామస్తులకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వృద్ధుడు మడకం లక్ష్మడు మాట్లాడుతూ, తనకు వస్తున్న వృద్ధాప్య ఫించన్ తీసేశారని తెలియజేశాడు. వెంటనే స్పందించి రూ.వెయ్యి ఆర్థిక సహాయం అందించారు. ఫించన్ పునరుద్ధరణకు అధికారులతో మాట్లాడి న్యాయం చేస్తానన్నారు.



LISTEN

చంద్రాయగూడెం గ్రామంలో జరిగిన సంక్రాంతి సంబరాల్లో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న బొరగం శ్రీనివాసరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు

సంక్షిప్తం

సంక్రాంతి

### ఇర్రిపాకలో ఉత్సాహంగా ముగ్గుల పోటీలు

జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామంలోని శివాలయం వద్ద సంక్రాంతి సంబరాల్లో భాగంగా జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీల్లో హైమేస్వరికి మొదటి బహుమతి టేబుల్ టాప్ గ్రైండర్, ఎం రమ్యకు రెండో బహుమతి మిక్సీ, పి.సంధ్యకు మూడో బహుమతి టేబుల్ ఫ్యాన్ అందుకున్నారు. జ్యోతుల నెహ్రూ, జ్యోతుల మణి, జ్యోతుల నవీన్, లక్ష్మీదేవి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పోటీల్లో పాల్గొన్న వారికి బహుమతులందించారు.

అస్త్రవస్త్రం

### భోగి మంటల్లో అప్రజాస్వామిక జీవో నెం.1

ప్రజాస్వామ్య విధానానికి వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జి.ఓ.నెంబర్ 1ను రద్దు చేయాలని కోరుతూ భోగి మంటల్లో ఆ జీవో కాపీలు వేసి దహనం చేశారు. కాకినాడ పత్తిపాడు నియోజకవర్గ ఇంచార్జ్ వరుపుల రాజా ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. టిడిపిని నియంత్రించాలని ఎన్ని ఇబ్బందులు పెట్టినా ప్రజల తరుపున పోరాడతామన్నారు.

మార్పు

### సైకో పోవాలి సైకిల్ రావాలంటున్న రాష్ట్ర ప్రజలు

పిఠాపురం కోటగుమ్మం సెంటర్‌లో మాజీ ఎమ్మెల్యే వర్మ ఆధ్వర్యంలో భోగి మంటల్లో ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రజా వ్యతిరేక జీవో నెం.1ను తగలబెట్టి సైకో పాలన పోవాలి.. సైకిల్ రావాలని ప్లకార్డులు పట్టుకొని నినాదాలు పలికారు. వర్మ మాట్లాడుతూ రాష్ట్రంలో టిడిపికి వచ్చే ప్రజాదరణకు భయపడి జగన్ సైకోగా వ్యవహరిస్తున్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో ఏ విధంగా స్వేచ్ఛ ఉండేదో అదే విధంగా ఉండాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

అమరావతి

చైతన్యరథం

https://www.telugudesam.org/

అభివృద్ధి లేక రాష్ట్రం అధోగతి పాలవుతున్నా పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వమిది. ధరల పెరుగుదలతో పండగ పూట కూడా ఆనందంగా లేక పేదలు కన్నీరు పెడుతున్నారు.

- కొల్లు రవీంద్ర, మాజీ మంత్రి



# బ్రిటీష్ కాలం నాటి జీవోలతో ప్రజాస్వామ్య గొంతు నొక్కలేరు..!

ఆవేదన

బ్రిటీష్ కాలం నాటి చట్టాలను అడ్డుపెట్టుకుని, ప్రతిపక్ష పార్టీని ప్రజల వద్దకు వెళ్లకుండా చేద్దామని చీకటి జీవో నెంబర్ 1ను రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని టిడిపి జాతీయ కోశాధికారి, టిడిపి జగ్గయ్యపేట ఇన్‌చార్జి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య అన్నారు. జీవో నెంబర్ వన్ ప్రతులను శనివారం జగ్గయ్యపేట పట్టణంలోని బంగారు కోట్ల సెంటర్‌లో తగలబెట్టారు. ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో సైకో పరిపాలన సాగుతోందన్నారు. వైసిపి ప్రభుత్వం తెచ్చిన చీకటి జీవో నెం 1ను రాష్ట్రమంతటా భోగి మంటల్లో తగలబెట్టారన్నారు. బ్రిటీష్ పరిపాలనలో ఇలా చేసి ఉంటే మనకు స్వాతంత్ర్యం వచ్చి ఉండేది కాదన్నారు. రాష్ట్రం బాగుపడాలంటే సైకో పరిపాలన పోయి సైకిల్ పరిపాలన రావాలని, చంద్రబాబు అధికారంలోకి వస్తేనే రాష్ట్రం బాగుపడుతుందన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, కార్మికులు, రైతులు, ఉద్యోగులు, మహిళలు, యువత ఎవరూ సంతోషంగా లేరన్నారు. రాష్ట్ర విభజన నష్టం కంటే జగన్ పరిపాలన వల్ల ఆర్థికంగా, అభివృద్ధి పరంగా రాష్ట్రం ఎక్కువ నష్టపోయిందన్నారు.

ఆకాంక్ష

## చంద్రబాబును గెలిపించాలి

రాష్ట్రాన్ని సరైన మార్గంలో పెట్టాలంటే చంద్రబాబు అధికారంలోకి రావాలని శ్రీరాం తాతయ్య అన్నారు. సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ టిడిపి అధినేత చంద్రబాబుకు ప్రజలంతా ఆశీస్సులు అందజేయాలన్నారు.

సంక్షిప్తం

అగ్ని కీలలు

## జీవో నెంబరు 1 కాపీలు భోగి మంటల్లో దహనం

ప్రభుత్వం అక్రమంగా తీసుకొచ్చిన జీవో నెంబర్ వన్ ప్రతులను పెనుగంచిప్రోలులోని తెలుగుదేశం పార్టీ నాయకులు శనివారం ఉదయం భోగి మంటల్లో దహనం చేశారు. అనంతరం ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు చింతల సీతారామయ్య, తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం మాజీ చైర్మన్ కర్ల వెంకటనారాయణ, మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుధీర్ బాబు పాల్గొన్నారు.

ఆగ్రహావేశాలు

## జీవో నెంబర్ 1కు వ్యతిరేకంగా నిరసన ప్రదర్శన

జీవో నెంబర్ 1ను వ్యతిరేకిస్తూ చల్లపల్లి మండలంలో టిడిపి నాయకులు నిరసన ప్రదర్శన నిర్వహించారు. టిడిపితో పాటు సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. జీవో నెంబర్ 1 ప్రతులను మంటల్లో వేసి కాల్చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేశారు.

ఆందోళనలు

## జీవో నెంబర్ 1ను వెంటనే రద్దు చేయండి

జీవో నెంబరు 1కు వ్యతిరేకంగా ప్రత్తిపాడు నియోజకవర్గ కో-ఆర్డినేటర్ డాక్టర్ మాకినేని పెద్ద రత్తయ్య సూచనల మేరకు గుంటూరు రూరల్ మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి గాలి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఓబులనాయుడు పాలెంలో ఆందోళన నిర్వహించారు. సీఎం జగన్ తెచ్చిన చీకటి జీవో నెంబర్ 1ను రద్దు చేయాలని కోరుతూ ఆ జీవో ప్రతులను దహనం చేశారు. టీడీపీ ఓబులనాయుడుపాలెం కార్యకర్తలు పాల్గొన్నారు.



LISTEN

ఉమ్మడి చిత్తూరు జిల్లా ఇన్‌చార్జ్‌లతో నారా లోకేష్ సమావేశమై బిసి అజెండాతో టీటీడిపి వ్యూహంపై చర్చలు జరిపారు.



LISTEN

భోగి పండుగను పురస్కరించుకుని విజయవాడలోని గొల్లపూడి వన్ సెంటర్‌లో శనివారం జరిగిన నిరసన కార్యక్రమంలో మంటల్లో జీవో నెంబర్ 1 ప్రతులను వేసిన మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు

మండిపాటు

## జగన్ పాలన మొదలైనప్పటి నుంచి రైతులకు కష్టాలే

ఆరు నెలలు కష్టపడి పండించిన పంటకు వచ్చే ప్రతిఫలంతో ఆనంద ంగా జరుపుకొనే పండుగ సంక్రాంతి అని టిడిపి కృష్ణాజిల్లా అధ్యక్షుడు, మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణ అన్నారు. ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా ప్రభుత్వం తెచ్చిన జీవో నెంబర్ 1కు వ్యతిరేకంగా నారాయణ ఇంటి సమీపంలో శనివారం వేసిన భోగి మంటల వద్ద నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియ జేశారు. రాష్ట్రంలో జగన్ పాలన మొదలైనప్పటి నుంచి రైతులకు ఎక్కడికక్కడ అన్యాయం చేస్తున్నార న్నారు. పండించిన పంటకు మద్దతు ధర కల్పించకుండా, వారిని మరింత అప్పుల పాలు చేస్తున్నారని, ధాన్యం కొనుగోలులో ఆంక్షలు విధించి ఇబ్బం దులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే, ప్రజాపాలనకు వ్యతిరేకంగా రాత్రికి రాత్రికి చీకటి జీవో తెచ్చి ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తున్నారని పేర్కొన్నారు. స్వాతంత్ర్య ఉద్యమానికి వ్యతిరేకంగా అప్పట్లో బ్రిటీష్ ప్రభుత్వం తెచ్చిన జీవోను జగన్ ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకు అమలు చేస్తున్నారని మండిపడ్డారు. జగన్ ప్రతిపక్షంలో ఉండగా, పాదయాత్ర చేపడితే, ఎక్కడ అవాంఛనీయ ఘటనలు జరగకుండా అప్పటి సీఎం చంద్రబాబు చూసుకున్నారని గుర్తు చేశారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



సంక్రాంతి లేకుండా చేసిన ఘనత సీఎం జగన్‌దే. సంబరాలు చేసుకునే అవకాశం రాష్ట్ర ప్రజలకు జగన్ ఇవ్వలేదు. కానీ వారి అనుచరులు మాత్రం ఇష్టారీతిన తిరుగుతున్నారు.

– దామచర్ల జనార్దన్, మాజీ ఎమ్మెల్యే

మార్పు ఎప్పటికో

ఇదేం ఖర్మ

## హైకోర్టు మొట్టి కాయలు వేసినా బుద్ధి రావడం లేదు

అద్దంకి మండలం మణికేశ్వరం గ్రామంలో అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ఆదేశాలతో శనివారం గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జీవో నెంబర్-1 ప్రతులను భోగి మంటలలో వేసి తగలబెట్టారు. జీవోను తిరస్కరిస్తూ హైకోర్టు మొట్టికాయలు వేసినా ప్రభుత్వం తీరు మారటం లేదని వారు విమర్శించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు.

నిరసన

## జీవో నెం.1ప్రతులు భోగిమంటల్లో దహనం

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నియోజకవర్గం ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు కందల కృష్ణారెడ్డి సూచన మేరకు శనివారం నాయుడుపేట పట్టణంలో జీవో నెంబర్ 1 ని ప్రభుత్వం రద్దు చేయాలని ఆ జీవో ప్రతులను భోగి మంటల్లో వేసి సైకో పోవాలి సైకిల్ రావాలి అంటూ తిరుపతి జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి దార్ల రాజేంద్ర నినాదాలు చేశారు.

ఆశాభావం

## ఈ పండగతో అందరి జీవితాల్లో కొత్తకాంతులు

నెల్లూరు జిల్లా ప్రజలకు నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షుడు, నెల్లూరు రూరల్ నియోజకవర్గం ఇంచార్జ్ అబ్దుల్ అజీజ్ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి ప్రజలందరి జీవితాలలో కొత్త కాంతులు నింపాలని ఆయన ఆకాంక్షించారు. తెలుగు వారి సంస్కృతి సంప్రదాయాలకు, సొంత గ్రామాల మీద మమకారానికి, రైతులకు ఇచ్చే గౌరవానికి ప్రతీక సంక్రాంతి అన్నారు.



LISTEN

ముండ్లమూరు మండల టీడిపి అధ్యక్షుడు కూరపాటి శ్రీను ఆధ్వర్యంలో శనివారం జీవో నెం.1ను భోగి మంటల్లో దహనం చేస్తున్న టిడిపి నాయుకులు, కార్యకర్తలు

# భోగి భోగభాగ్యాలు కేవలం జగన్ అనుచరులకే: గొట్టిపాటి

సంతోషం ఎక్కడ?

వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత చంద్రన్న సంక్రాంతి కానుక రద్దుతో పేదలకు సంతోషం దూరం అయిందని ఎమ్మెల్యే గొట్టిపాటి రవి కుమార్ అన్నారు. అద్దంకి నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. జగన్మోహనరెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి భోగి పండుగ భోగభాగ్యాలు కేవలం తన అనుయాయులకు దక్కుతున్నాయి తప్ప రాష్ట్ర ప్రజలకు చేసిందేమి లేదన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి రాష్ట్ర ప్రజలకు సుఖ సంతోషాలు, పండుగ ఆనందాలు దూరమయ్యా యన్నారు. వైసీపీ ప్రభుత్వం సామా న్యులకు పది రూపాయలు పథకాల రూపంలో ఇస్తూ ధరల పెంపు, పన్నులు, చార్జీల పెంపుతో వంద రూపాయలు ప్రజల నుంచి కాజేస్తు న్నారన్నారు. సైకో పాలనలో రైతులు నష్టాల పాలై ఆత్మహత్యలు చేసుకుం టున్న సంఘటనలు చోటు చేసుకుంటున్నాయన్నారు. రైతులకు మద్దతు ధర లేదని, బకాయిలు నెలల తరబడి పెండింగ్‌లో ఉండటంతో అప్పుల భారం మరింత పెరుగుతుం దన్నారు. జీవో నెంబర్ 1 ప్రతులు భోగిమంటల్లో తగులబెట్టారు. సైకో పాలనలో ప్రజా స్వామ్యాన్ని ఖూనీ చేస్తూ నిర్బంధా లను పెంచుతూ తన దోపిడి, రౌడీ పాలనను చేస్తున్నారని విమర్శిం చారు. సైకో పాలన పోవాలి, చంద్రన్న పాలన రావాలని, అందుకే వచ్చే ఎన్నికలలో రౌడీ పాలన భోగి మంటలలో తగులబెట్టి, చంద్రన్న పాలనను స్వాగతిద్దామని ఆయన పిలుపునిచ్చారు.

అధ్వానం

## సంక్షేమం పేరుతో రాక్షస పాలన

సంక్షేమం పేరుతో రాక్షస పాలన కొనసాగిస్తున్న వైసిపి ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలని రవికుమార్ పిలుపిచ్చారు. టిడిపిని అత్యధిక మెజార్టీతో గెలిపించి, చంద్రబాబును మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని విజ్ఞప్తి చేశారు.



LISTEN

ప్రకాశం జిల్లా, పుల్లల చెరువు మండలం నాయుడు పాలెంలో రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెం.1 నకిలీ కాపీలను దహనం చేస్తున్న గ్రామ అధ్యక్షుడు తోండ్ల యోగిరెడ్డి, రాజశేఖరరెడ్డి తదితరులు ఉన్నారు.

## ఎన్నికలు ఎప్పుడొచ్చినా టిడిపిదే విజయం

సైకో జగన్ పాలనపై ప్రజలు విసిగి పోయారని, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా రాష్ట్రంలో టీడీపీ అధికారంలోకి రావటం ఖాయమని ఉదయగిరి మండల టిడిపి కన్వీనర్ చింతనబోయిన బయన్న అన్నారు. ప్రశ్నించే ప్రజల గొంతు నొక్కేందుకు జగన్ తీసుకువచ్చిన చీకటి జీవో ప్రతులను శనివారం ఉదయగిరి పట్టణంలోని స్థానిక యాదవ వీధిలో ఏర్పాటు చేసిన భోగి మంటలలో వేసి టీడీపీ శ్రేణులు తగులపెట్టారు. అనంతరం సైకో పోవాలి, సైకిల్ రావాలనే ఫ్లకార్డులను పట్టుకుని నినాదాలు చేశారు. జగన్ పాలనలో నలుగురు కలిసి స్వేచ్ఛగా తిరిగేందుకు వీలు లేకుండా చీకటి జీవోను తెచ్చారన్నారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/



అర్థంలేని జీవోలను తీసుకొచ్చి ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారు. ప్రతిపక్షాల గొంతు నొక్కితే ప్రజలే ఈ ప్రభుత్వాన్ని మంటల్లో వేసి కాల్చేస్తారు.

- భూపేష్‌రెడ్డి, టిడిపి జమ్మలమడుగు నేత

## సంక్షిప్తం

ఆగ్రహ జ్వాలలు

### టిడిపిపై అక్రమ కేసుల కాపీలు భోగి మంటల్లోకి

చీకటి జీవో నెంబర్ 1ను నిరసిస్తూ కడప జిల్లా మైదుకూరు మండలం పెద్దశెట్టిపల్లి గ్రామంలో శనివారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. తెలుగు యువత జిల్లా అధికార ప్రతినిధి నేట్లపల్లి శివరామ్, శ్రీమతి గీత దంపతుల ఆధ్వర్యంలో వారి స్వగృహం వద్ద భోగి మంటలు వేయగా, జీవో ప్రతులను అందులో వేసి తగలబెట్టారు. టీడీపీ కార్యకర్తలపై అక్రమంగా పెట్టిన కేసుల కాపీలను కూడా భోగి మంటల్లో వేశారు.

పోరు మంటలు

### ప్రజా కంటక జీవోలను దహనం చేసిన టిడిపి

వైసిపి ప్రజా వ్యతిరేక జీవోలు, ప్రజా కంటక జీవోలను భోగి మంటల్లో పడేసి రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రజలకు మంచి జరగాలని కోరుతూ పెనుకొండ నగర పంచాయతీ, పెనుకొండ మండలానికి చెందిన గ్రామ పంచాయతీలో శనివారం భోగి మంటలు వేశారు. టిడిపి శ్రీసత్యసాయి జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే, పెనుకొండ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి కె.పార్థసారథి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించారు. నినాదాలు చేశారు.

భగభగలు

### ప్రజలకు మంచి జరగాలని కోరుతూ భోగి మంటలు

టిడిపి జాతీయ కార్యాలయం, శ్రీసత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే పెనుకొండ అసెంబ్లీ ఇన్‌చార్జి బికె పార్థసారథి ఆదేశాల మేరకు వైసిపి ప్రజా వ్యతిరేక జీవోలు, ప్రజా కంటక జీవోలను భోగి మంటల్లో వేసి నిరసన వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో ప్రజలకు మంచి జరగాలని కోరుతూ రొద్దం నగర పంచాయతీ, రొద్దం మండలానికి చెందిన గ్రామ పంచాయతీల్లో భోగి మంటలు వేశారు.



LISTEN

ప్రతిపక్ష, ప్రజల వ్యతిరేక చీకటి జీవో ప్రతులను భోగి మంటల్లో వేసి దహనం చేస్తున్న టిడిపి రాయచోటి నియోజకవర్గ ఇన్‌చార్జి ఆర్.రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు

అపవిత్రం

### ధర్మవరంలో ఖాకీల అత్యుత్సాహం ఉద్రిక్తత

టిడిపి ఆధ్వర్యంలో జరిగిన భోగి వేడుకల్లో పోలీసులు అత్యుత్సాహాన్ని ప్రదర్శించారు. భోగి మంటలను కాలుతో తన్ని అపవిత్రం చేశారు. సంప్రదాయబద్ధంగా జరిగిన ఈ వేడుకలను పోలీసులు ఇలా బూటు కాలుతో తన్ని ఆర్పేయడంతో తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. రాష్ట్రంలో జరుగుతున్న విధ్వంసకర పాలన, చీకటి జీవో ప్రతులను భోగి మంటల్లో తగలబెట్టిన టిడిపి నాయకులు, 'మూడు రాజధానులు వద్దు.. సైకో పాలన పోవాలి..' అనే నినాదాలతో రాసిన ప్లకార్డులను కూడా దహనం చేశారు. ప్రభుత్వానికి, పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# వైసిపి పరిపాలన తొందరగా అంతం కావాలన్నదే ప్రజల ఆకాంక్ష

టిడిపి రాయచోటి నియోజకవర్గ ఇన్‌చార్జి ఆర్.రమేష్‌రెడ్డి, జీవో 1 ప్రతులు భోగి మంటల్లో దహనం

వైసిపి పరిపాలన తొందరగా అంతం కావాలని ప్రజలు కోరుకుంటున్నారని టిడిపి రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ బాషా అన్నారు. సైకో పోవాలి.. సైకిల్ రావాలి.. నినాదాలతో టిడిపి నేత గాజుల ఖాదర్ బాషా ఆధ్వర్యంలో టిడిపి రాయచోటి నియోజకవర్గ ఇన్‌చార్జి ఆర్.రమేష్‌రెడ్డి సూచన మేరకు శనివారం పలు ప్రజా వ్యతిరేక ప్రతులను భోగి మంటల్లో దహనం చేశారు. టిడిపి నాయకులపై పెట్టిన కేసుల ఎఫ్ఆర్ఐ ప్రతులతో పాటు జీవో నెంబరు 1 కాపీలను మంటల్లో వేసి దహనం చేశారు. ఈ సందర్భంగా గాజుల ఖాదర్ బాషా మాట్లాడుతూ ప్రజావేదిక కూల్చడంతో జగన్ విధ్వంసకర పాలన ప్రారంభమైందన్నారు. పిచ్చి తుగ్లక్ విధానాలతో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారన్నారు. అభివృద్ధి, సంక్షేమం అనేవి టిడిపి హయాంలోనే జరిగాయని చెప్పారు. కేవలం మాయమాటలతో, పత్రిక ప్రకటనలతో జగన్ మాయల పకీరుగా మారి మోసం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సంబేపల్లి మండల అధ్యక్షుడు రెడ్డయ్య యాదవ్, టిడిపి నాయకులు తాహిర్, రమణ, చందు, శ్రీనాథ్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ఆవేదన

### పల్లెల్లో కరువైన పండుగ సందడి

ఊర్లలో సంక్రాంతి సంబరాలు కనిపించడం లేదని, వ్యాపారాలు, ఆదాయాలు, పనులు, సంతోషం లేక కష్టాలు పడుతున్నారని గాజుల ఖాదర్ బాషా ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ ప్రభుత్వం వచ్చాక ఈ పరిస్థితి వచ్చిందన్నారు.



LISTEN

కడపలోని మద్రాస్ రోడ్డులో ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద భోగి మంటలు వేసి చీకటి జీవో ప్రతులను దహనం చేస్తున్న టిడిపి నేతలు

చైతన్యరథం
https://www.telugudesam.org/

# రాష్ట్రీయం



మన సంస్కృతీ, సంప్రదాయాలను ప్రతిబింబించే అచ్చ తెలుగు పండుగ. రాష్ట్ర ప్రజలకు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు.

- నారా లోకేశ్, టీడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి



LISTEN

గొల్లపూడిలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద భోగిమంటల కార్యక్రమంలో చీకటి జీవోలను తగులబెట్టిన దేవినేని ఉమామహేశ్వరరావు, టిడిపి నాయకులు

చీకటి జీవో

## భోగి మంటల్లో జీవో 1 పత్రాలు

కడప జిల్లా రాజంపేట నియోజకవర్గం సిద్ధవటం తెలుగుదేశం పార్టీ ఆఫీస్ లో జీవో నెంబర్ 1 సంబంధించిన పత్రాలను శనివారం భోగిమంటల్లో దగ్నం చేశారు. ప్రతిపక్ష పార్టీలను గొంతు నొక్కడానికి రాష్ట్ర ప్రభుత్వం దుర్మార్గంగా జీవో నెంబర్ 1 ని తీసుకొచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జ్యోతి మోహన్ రెడ్డి, దశరథ నాయుడు, నాగ మునిరెడ్డి, పి రామచంద్రయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యులు తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.



ఆకాంక్ష

## సైకో పోవాలి సైకిల్ రావాలి: టీడీపీ

సైకో పాలన పోయి సైకిల్ పాలన రావాలని టిడిపి నేతల ఆకాంక్షించారు. శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు వైసీపీ ప్రజా వ్యతిరేక జీవోలు, ప్రజా కంఠక జీవోలను భోగి మంటల్లో పడవేసి రాష్ట్ర ప్రజలకు రానున్న రోజుల్లో మంచే జరగాలని కోరుతూ శనివారం హిందూపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద భోగి మంటలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

దగ్ధం

## ఉభయ గోదావరి జిల్లాల వ్యాప్తంగా చీకటి జీవో దగ్ధం

రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు ఉభయ గోదావరి జిల్లాల వ్యాప్తంగా చీకటి జీవో 1 ను భోగి మంటల్లో వేసి దగ్ధం చేశారు. పి. గన్నవరం మండలం పోతవరం గ్రామంలో డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మందపాటి కిరణ్ కుమార్ ఆద్వర్యంలో జీవో నెంబర్ 1 ని వ్యతిరేకిస్తూ శనివారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సైకో పోవాలి. సైకిల్ రావాలి అనే నినాదం తెలియజేసి. జీవో నెంబర్ 1 కాపీ లను భోగిమంటలోలి వేసి తగలబెట్టారు. ఈ కార్యక్రమంల గ్రామశాఖ టిడిపి అధ్యక్ష , కార్యదర్శులు తోట రామకృష్ణ . గూటం శ్రీను. మాజీ ఎంపీటీసీ కుసుమ నాగేశ్వరరావు. సీనియర్ నాయకులు మట్టపర్తి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఎదురుచూపులు

# నిరుద్యోగ యువతను మోసగించిన జగన్

ముఖ్యమంత్రి వాగ్దనాలు విస్మరణపై ఆగ్రహం
జివో నెంబర్ 1 ప్రతులు దగ్ధం

ప్రతి ఏటా జనవరిలో జాబు క్యాలెండరు అని ఉద్యోగాల విప్లవమని అధికారం రాగానే నయవంచన చేసిన జగన్ ఖాళీ జాబు క్యాలెండర్లతో నిరుద్యోగ యువత విద్యార్థి లోకానికి ఏమి సమాధానం చెబుతారని జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ ఆగ్రహం వ్యక్తం చేసారు. ప్రజాస్వామ్య హక్కులను హరించే జి ఓ నంబరు ఒకటి ,కార్యకర్తలపైన పెట్టిన అక్రమ కేసులు ఖాళీ జాబు క్యాలెండర్లు చెత్త బుట్టలో వేసే పనికిరాని అంశాలని అన్నారు. బోగీ పండుగ సందర్భంగా సైకో పోవాలి సైకిల్ రావాలంటూ గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షుడు రావిపాటి సాయి కృష్ణ ఆధ్వర్యంలో ప్రతియేటా జాబు క్యాలెండరు మెగా డిఎస్సిలు ఇస్తామని హామీలిచ్చి నిరుద్యోగులను మోసం చేయటాన్ని నిరసిస్తూ ఖాళీ జాబు క్యాలెండరు 2022, 2023ను ,ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన నల్లం చట్టం జి.వో నంబరు :1 ప్రతులను సి ఐ డి పెట్టిన అక్రమ కేసుల, కాపీలను బృందావన్ గార్డెన్స్‌లోని అన్నమయ్య పార్కు వద్ద బోగీ మంటల్లో వేసి దహనం చేసారు. జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు కళ్ళం రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం తెచ్చిన జివోలు ఆ ప్రభుత్వాలు నడుపుతున్న వారే పాటించకుండా తుంగలో తొక్కుతుంటే అవి దేనికి సంకేతాలని ఆయన ప్రశ్నించారు. కేవలం ప్రతిపక్షాలపైనా అస్త్రాలుగా ప్రయోగిస్తారా, జి ఓ నంబరు ఒకటి పేరుతో నల్లం చట్టం తీసుకురావటం పౌర ప్రజాస్వామ్య స్వేచ్ఛని హరించటమని అన్నారు. రాష్ట్ర తెలుగుయువత ఉపాధ్యక్షులు షేక్ ఫిరోజ్ మాట్లడుతూ రాష్ట్రంలో జగన్ మాయమాటలు నమ్మి తీవ్రంగా నష్టపోయిన వర్గాలకు నారాలోకేష్ చేపట్టబోతున్న యువగళం పాదయాత్రకు భయపడి తాడేపల్లి కూసాలు కదిలాయని అన్నారు. మానం శ్రీనివాస్, పంచుమర్తి శేషు, కొల్లిమర్ల రాము,గుత్తికొండ కిరణ్, చెరుకుపల్లి నాగరాజు, మన్నెం శ్రీనివాసరావు, లామ్ నవమి, మోపర్తి దక్ష భవాని, గుంటి సతీష్, మన్నవ వెంకటేశ్వరావు, మురుకుట్ల జగన్మోహన్‌రావు, మారిని పున్నారావు, గడ్డిపాటి సుధాకర్, షేక్ సుభాని, మానం వెంకట గురువు, ఎస్ డి జిలాని, పప్పుల రాంబాబు, శశి, వెంకట్, చేబ్రోలు కిరణ్, రాము తదితరులు పాల్గొన్నారు.

# చీకటి జీవో వెంటనే రద్దు చేయాలి: నిమ్మల

రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన చీకటి జీవో 1ను వెంటనే రద్దు చేయాలని నిమ్మల రామానాయుడు అన్నారు. తొలత పాలకొల్లు పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహానికి నివాళు లర్పించి జీవోను రద్దు చేయాలని పెద్దఎత్తున నినాదాలు చేశారు. టిడిపి నాయకులు, ఎమ్మెల్సీ అంగరతో కలసి భోగి మంటల్లో చీకటి జీవో 1 పత్రాలు వేసి నిరసన తెలియజేశారు. ఈ రాష్ట్రంలో సైకో పాలన పోయి సైకిల్ పాలన రావాలని ప్రజలంతా ఆకాంక్షిస్తున్నారన్నారు. నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.



LISTEN

ఎమ్మెల్సీ అంగరతో కలిసి జీవో 1 పత్రాలు భోగి మంటల్లో వేస్తున్న ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు

# సంపాదకీయం

పార్టీ పాటలు

https://www.telugudesam.org/

ఆ సంవత్సరం ఈ రోజు

1956



మాయావతి జన్మదినం. ఆమె నాలుగు సార్లు ఉత్తరప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా పనిచేశారు. యూపీకి తొలి దళిత సీఎం





# చైతన్యరథం

ఆదివారం, 15 జనవరి 2023


1923 100 2023

పుట్టినరోజు

ఎన్ టి రామారావు



నటరత్న

భారత ప్రధాని లాల్‌బహద్దూర్ శాస్త్రిగారి నుండి 24 నవంబర్ 1964లో 'నటరత్న' బిరుదు అందుకున్న అన్న ఎన్.టి.ఆర్.

## మీడియా,పోలీసులకు సుప్రీంకోర్టు చురకలు

విద్వేష పూరిత ప్రసంగాలపై సుప్రీంకోర్టు చేసిన కీలక వ్యాఖ్యలు గమనించదగ్గవి. ఈ విషయంలో మీడియా, పోలీసులను తప్పు పట్టిన కోర్టు తీరు కూడా ఎంతో ముఖ్యమైనదిగా భావించాలి. సమాజంలో విభజన వచ్చేలా కొన్ని టీవీ ఛానళ్లు, యాంకర్లు అయితే మరీ దూకుడుగా ఉంటున్నారన్న మాటలు చాలా తీవ్రమైనవి గానే పరిగణించాలి. విద్వేష పూరిత ప్రసంగాల కేసుల దర్యాప్తులో పోలీసులు నిర్లక్ష్యంగా ఉంటున్నారని రెండు వేరు వేరు కేసుల విచారణ సందర్భంగా న్యాయమూర్తుల వ్యాఖ్యలు అటు మీడియా ఇటు పోలీసులు శిరోధార్యంగా భావించి అనుసరించవలసిన అవసరం ఎంతైనా ఉంది. వార్తలను సంచలనం చేయడం సమాజానికి ప్రమాదకరంగా మారిందని న్యాయమూర్తులు అనడం నూటికి నూరుపాళ్ళు నిజం, అందులో ఎటువంటి సందేహాలకు తావు లేదు. భావ ప్రకటన స్వేచ్ఛ ముఖ్యమైనదే అయినప్పటికీ విద్వేష పూరిత వ్యాఖ్యలు చేయడం, అందుకు సహకరిస్తున్న యాంకర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని న్యాయమూర్తులు చేసిన సూచన కూడా సరైనదేనని చెప్పాలి. విద్వేషపూరిత ప్రసంగాలపై పోలీసులు చేస్తున్న దర్యాప్తు ప్రత్యేకంగా ఏమీ అనిపించడంలేదని జస్టిస్ చంద్రచూడ్‌తో కూడిన ధర్మాసనం అన్న మాటలు పోలీసులు తలదించుకునేలా ఉన్నాయి. సుప్రీంకోర్టు వ్యాఖ్యలు అలా ఉంటే దేశంలో, రాష్ట్రంలో ఏదైనా సంఘటన లేదా పరిణామం సంభవించినప్పుడు టీవీలు డిబేట్లు పెడుతుంటాయి. సాఫీగా ప్రారంభమయ్యే డిబేట్లు అరగంట లోపే వాదోపవాదాలకు దారి తీస్తున్నాయి. డిబేట్లో పాల్గొనే వారు విచక్షణ మరిచి వ్యవహరిస్తున్నారు.

## వైసిపి సర్కారుకు హైకోర్టు చెంప పెట్టు

ప్రతిపక్షాల సభలు, సమావేశాలు అడ్డుకోవాలన్న దురుద్దేశంతో జగన్ సర్కార్ తీసుకువచ్చిన చీకటి జీవో నంబర్ వన్ ను హైకోర్టు సస్పెండ్ చేయడం సర్కార్‌కు చెంపపెట్టుగా భావించాలి. తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు సభలకు జన సందోహాన్ని చూసి ఓర్వలేక ఉడుకు పుట్టి ఈ జీవోను తెచ్చి, వైసిపి సర్కార్ తన సుప్పనాతి తనాన్ని బహిర్గతం చేసుకుంది. ఎప్పటిదో బ్రిటీష్ కాలం నాటి 1861 చట్టం బయటకు తీసి ప్రతి పక్షాలను అడ్డుకోవాలని భావిస్తున్నది. ఈ సందర్భంగా హైకోర్టు చేసిన వ్యాఖ్యలు సైతం ప్రభుత్వ చర్యను తప్పు పట్టే విధంగా ఉన్నాయి. దేశంలో ఎక్కడా లేని విధంగా జారీ చేసిన ఈ జీవోపై ప్రతిపక్షాలే కాకుండా ప్రజలు సైతం తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు.

## పెద్దిరెడ్డి ఓటమి పెద్ద పనేమికాదు!




సుధాకర్‌రెడ్డి

ఉమ్మడి చిత్తూరు జిల్లాలోఅరాచకాలు సృష్టిస్తున్న, అటవీశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని వచ్చే ఎన్నికల్లో ఓడించడం పెద్ద పనేమీ కాదు.వైసిపి రాయలసీమ కోఆర్డినేటర్ అయిన ఆయనకు ఓటమి కొత్తేమీ కాదు. ఆయన అవినీతి, అక్రమాలను వెలుగులోకి తెచ్చి పోరాటం చేస్తే ఓడించడం సాధ్యమే. మాజీ సీఎం నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి, ఆయన తమ్ముడు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కిషోర్ కుమార్ రెడ్డి తొలి నుంచి ఆయనను వ్యతిరేకిస్తున్నారు. టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్ అమరనాథ్‌రెడ్డి కుటుంబం పెద్దిరెడ్డిపై పోరాడుతున్నది. చల్లా రామ చంద్రారెడ్డి (బాబు) టిడిపి ఇన్‌చార్జిగా ఆయనను ఎదిరిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఒక్కొక్కసారి ఓటమి తప్పదని ఊహించిన పెద్దిరెడ్డి ప్రత్యర్థులను భయపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఇటీవల చల్లా బాబు కారుపై దాడి చేయించారు. పోలీసులను అడ్డం పెట్టుకుని పలువురు టిడిపి కార్యకర్తల మీద అక్రమ కేసులు పెట్టి భయబ్రాంతులకు గురిచేస్తున్నారు. కుప్పంలో పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు రోడ్ షోలో అనేక అడ్డంకులు కల్పించారు. ఆయన దోపిడీని ప్రశ్నించిన పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టించి వేధిస్తున్నారు. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో పోలీసులు, వాలంటీర్లను అడ్డుపెట్టుకుని జెడ్పీటీసీ, ఎంపిపి, మునిసిపల్ ఎన్నికల్లో వైసిపి అభ్యర్థులను గెలిపించుకున్నారు. తిరుపతి లోక్‌సభ ఉప ఎన్నికల్లో బస్సుల్లో దొంగ ఓటర్లను తరలించి అక్రమాలకు పాల్పడ్డారు. జనసేన నాయకుడు రామచంద్ర యాదవ్ ఇంటిపై గూండాలను పంపి దాడి చేయించారు. ఆయన తమ్ముడు ద్వారకనాథ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న తంబళ్లపల్లె నియోజక వర్గంలో అణచివేతకు పాల్పడుతున్నారు. జిల్లాలో అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్న వైసిపి నేతలకు రక్షణగా ఉన్నారు. ఈ నేపథ్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయన బలాలు, బలహీనతలు గుర్తించి పోరాటం సాగిస్తే వచ్చే ఎన్నికల్లో ఆయనను ఓడించవచ్చు.ఆయన 1978లో పీలేరులో జనతా అభ్యర్థిగా పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి పైపుల్లా బేగ్ చేతిలో ఓడిపోయారు.1981 చౌడేపల్లి సమితి అధ్యక్షునిగా పోటీ చేసి ఎన్ రామకృష్ణా రెడ్డి చేతిలో ఓడిపోయారు. 1983 ఆయన పోటీ చేయలేదు. 1985 లో పీలేరు నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి టిడిపి అభ్యర్థి చల్లా ప్రభాకర్ రెడ్డి చేతిలో పరాజయం పొందారు. 1989లో పీలేరులో టిడిపి అభ్యర్థి ప్రభాకర్ రెడ్డి కుమారుడు చల్లా రామచంద్రా రెడ్డిపై విజయం సాధించారు. 1994 లో టిడిపి అభ్యర్థి జి వి శ్రీనాధరెడ్డి చేతిలో పరాభవం చవిచూశారు. అయితే 1999, 2004 ఎన్నికల్లో ఆయన కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి టిడిపి అభ్యర్థి శ్రీనాధరెడ్డిని ఓడించారు. పుంగనూరు నుంచి 2009లో కాంగ్రెస్ అభ్యర్థిగా, 2014 లో వైసిపి అభ్యర్థిగా పోటీ చేసి టిడిపి అభ్యర్థి ఎం వెంకట్రామ రాజుపై విజయం సాధించారు.

# ప్రజావాణి

చైతన్యరథం
https://www.telugudesam.org/

జగన్ పాలన మొదలు పెట్టిన దగ్గర నుంచి రైతులకు అన్యాయం చేస్తున్నారు. మద్దత ధర కల్పించకుండా కొనుగోలులో ఆంక్షలు పెట్టి రైతులను తీవ్రంగా నష్టపరుస్తున్నారు.
- కె అచ్చెన్నాయుడు, టీడీపి అధ్యక్షుడు



ఏమన్నారంటే



## జగన్ బాబా ఊరూరా దొంగలు: సుధాకరరెడ్డి

ఆనాడు ఆలీబాబా 40 దొంగలు అనే కథ విన్నాం నేడు జగన్ బాబా ఊరూరా దొంగలు అన్నడంలో సందేహం లేదని టీడీపి రాష్ట్ర అధికార ప్రతినిధి సుధాకర్‌రెడ్డి అన్నారు. జగన్ పాలనలో దొంగతనాలు, అరాచకాలు, మాఫియా, మితిమీరిపోతున్నాయన్నారు. సహజ సంపదను సైతం జగన్ పార్టీ దోచేస్తున్నారన్నారు. చిత్తూరు జిల్లా ముగ్గురు మంత్రుల హయాంలో ఆరు దోపిడీలు 90 అరాచకాలు జరుగుతున్నాయన్నారు. కిరాతకమైన రాజకీయాలు చేయాలనుకుంటే వాటికే బలైపోతారని హెచ్చరించారు. ప్రశాంతమైన చిత్తూరును మాఫియాలకు, రౌడీ రాజకీయాలకు అడ్డాగా పెద్దిరెడ్డి మార్చారని మండిపడ్డారు.



భోగి మంటల్లో చీకటి జీవో 1 తగులబెడుతున్న మాజీ ఎంప కొనకళ్ల నారాయణ, కుటుంబ సభ్యులు



భోగి మంటల్లో చీకటి జీవో 1 తగులబెడుతున్న మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, మండలి బుద్ధప్రసాద్ తదితర టీడీపి నాయకులు



జీవో 1 తగులబెడుతున్న కృష్ణా జిల్లా రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ



భీమిలి టీడీపి కార్యాలయం ఎదుట దిష్టిబొమ్మను దహనం చేసిన టీడీపి నాయకులు



LISTEN

ఇది కుప్పంలోని లేఔట్. ప్రస్తుతం 31 మాత్రమే పూర్తయ్యాయి. గృహ నిర్మాణ సామగ్రి ధరలు పెరగడానికి తోడు ఇసుక కొరత కారణంగా పనులు నెమ్మదిగా జరుగుతున్నాయి.



LISTEN

ఉపాధి హామీ పథకంలో పనులకు వెళ్తున్న కూలీలకు రెండు నెలలుగా వేతనాలు జమ కావడం లేదు. పండుగనాడు ఎదురుచూపులు తప్పలేదు.

# అరటి మార్కెట్‌కు సంక్రాంతి శోభ

## కొనుగోళ్ల సందడితో కోనసీమ మార్కెట్లు

ఆనందం



కోనసీమలోని అంబాజీపేట అరటి మార్కెట్‌కు సంక్రాంతి శోభ వచ్చింది. సరైన ధర లేక అరటి రైతులు దిగులుగా ఉన్న వేళ ఈ సంక్రాంతి వారికి కాస్త ఊరటనిస్తోంది. సంక్రాంతి సందర్భంగా నిర్వహించే పూజలు.. అనంతరం జిల్లాలోని ప్రభల ఉత్సవాలకు సంబంధించి కర్పూర రకం అరటి వినియోగం అధికంగా ఉంటుంది. ధనుర్మాసం, సంక్రాంతి, ప్రభల ఉత్సవాల్లో జరిపే పూజలకు భక్తులు ఎక్కువగా కర్పూర రకం అరటిని వాడుతుండడంతో ఆ రకం అరటి గెలలకు ఇప్పుడు కొంత డిమాండు వచ్చింది. దీంతో ధర పెరిగింది. గతేడాది నవంబరు, డిసెంబరుల్లో అరటి మార్కెట్‌లో ధరలు బాగా తగ్గాయి. అవి ఎంతగా అంటే ఒక కర్పూర రకం అరటిగెల రూ.25 నుంచి రూ.30లకు ధర తగ్గింది. ప్రస్తుతం సంక్రాంతి సమయంలో కర్పూర రకంతో పాటు చక్రకేళి, అమృతపాణి, పచ్చఅరటి గెలల ధరలు కొంచెం ఆశాజనకంగా ఉన్నాయి. కర్పూర రకం అరటి గెల ఒకటి రూ.100 నుంచి రూ.200 పలుకుతోంది. చక్రకేళి రకం రూ.200 నుంచి రూ.300 వరకు ధర వస్తోందని రైతులు పేర్కొంటున్నారు. అమృతపాణి, పచ్చఅరటి ధరలు కూడా రైతులకు ఊరటనిస్తుండటంతో ప్రాంతీయ మార్కెట్‌లో కొనుగోలు సందడి కనిపించింది.



చైతన్యరథం
https://www.telugudesam.org/

# పర్యాటకం.. సంస్కృతి




“ వీకెండ్స్‌లో ట్రావెల్ ప్లాన్ పెట్టుకోకూడదు. వీకెండ్స్‌లో ఎక్కువ మంది టూర్లకు వెళుతుంటారు. కాబట్టి ఆ సమయంలో విమాన ఛార్జీలు, హోటల్ రూమ్ ఛార్జీలు ఎక్కువగా ఉంటాయి. మంగళవారం నుంచి గురువారం మధ్యలో అయితే మంచిది.

# వింటర్‌లో ఎంజాయ్ చేయాలంటే ఈ ప్రదేశాలకు వెళ్లాల్సిందే

చాలా మంది ప్రజలు వింటర్ సీజన్ కోసం వేచి ఉంటారు. ఎందుకంటే వీరు మంచు ప్రదేశాల్లో తిరగడం చాలా ఎంజాయ్ చేస్తారు. శీతాకాలపు సెలవులు విశ్రాంతి తీసుకోవడానికి, కొత్త శక్తిని ఇవ్వడానికి మంచి సమయం. ఈ సమయంలో మీరు సందర్శించడానికి ఒక టూర్‌ని ప్లాన్ చేసుకోవచ్చు. భారతదేశంలో మీరు సందర్శించగల అనేక ప్రదేశాలు ఉన్నాయి. మీరు మీ కుటుంబం లేదా స్నేహితులతో ఈ పర్యాటక ప్రదేశాలను సందర్శించవచ్చు. ఈ అందమైన ప్రదేశాలను సందర్శించడం ద్వారా మీరు శీతాకాలాన్ని ఆస్వాదించవచ్చు. ఆ ప్రదేశాలు ఎక్కడెక్కడ ఉన్నాయో తెలుసుకుందాం.

1. గుల్మార్గ్ భారతదేశంలోని ఉత్తర రాష్ట్రమైన కశ్మీర్‌లో ఉన్న ఒక అద్భుతమైన హిల్ స్టేషన్. అందమైన మంచు కారణంగా శీతాకాలంలో ఇది బాగా ప్రాచుర్యం పొందింది. గుల్మార్గ్‌లోని మంచుతో నిండిన దృశ్యాలు అందంగా కనిపిస్తాయి. సాహస ప్రియులు ఇక్కడ ట్రెక్కింగ్‌ను ఆనందిస్తారు.
2. సిమ్లా మంచు కురిసే శీతాకాలంలో సిమ్లా, కుఫ్రీ చాలా అందంగా కనిపిస్తాయి. హిమాచల్ ప్రదేశ్ రాజధాని సిమ్లా చుట్టూ కొండలు, మంచుతో కప్పబడిన అడవులు ఉంటాయి. ఇవి నగరాన్ని అందంగా చూపిస్తాయి. మాల్ రోడ్‌లో అనేక రెస్టారెంట్‌లు ఉంటాయి. అందమైన హిమాలయాల విశాల దృశ్యాలను ఆస్వాదించడానికి ఇది ఒక మంచి ప్రదేశం.
3. వాయనాడ్ చలికాలంలో మీకు చల్లని హిల్ స్టేషన్‌లు నచ్చకపోతే మీరు కేరళలో ఉన్న అందమైన దక్షిణ నగరం వయనాడ్‌ని సందర్శించవచ్చు. ఇక్కడి ఆహారం, సంస్కృతి, చరిత్ర మీకు ఆశ్చర్యాన్ని కలిగిస్తాయి. వయనాడ్ సంవత్సరం పొడవునా దేశం నలుమూలల నుంచి పర్యాటకులను ఆకర్షిస్తుంది.



4. డల్హౌసీ హిమాచల్‌లోని మరో అందమైన హిల్ స్టేషన్ డల్హౌసీ. శీతాకాలంలో సందర్శించడానికి డల్హౌసీ ఉత్తమమైన ప్రదేశాలలో ఒకటి.
5. గోవా ఒక అద్భుతమైన ప్రదేశం. ఇది సందర్శించడానికి మంచి ప్రదేశం. ఈ సమయంలో ఈ స్థలాన్ని సందర్శించడం ద్వారా మీ కొత్త సంవత్సరాన్ని ప్రారంభించండి. ఆహ్లాదకరమైన వాతావరణం, నిర్మలమైన బీచ్‌లు, నైట్‌క్లబ్‌లు, వివిధ రకాల వాటర్ స్పోర్ట్స్, పార్టీలను ఆస్వాదించండి.

కళలు



## ఐటీ కొలువులు వదులుకుని నృత్య సాధన

భారీ వేతనాలు 'భామా కలాపం'లో సత్యభామ బారెడు జడ ముందు చిన్నబోతున్నాయి. సిలికాన్ వ్యాలీ కంటే కూచిపూడి అగ్రహారమే గొప్పగా అనిపిస్తున్నది. ఐటీ దిగ్గజాలు నారాయణమూర్తి, ప్రేమ్‌జీ, సత్య నాదెళ్ల, సుందర్ పిచాయ్‌ల విజయ గాథలతో పోలిస్తే వేదాంతం లక్ష్మీనారాయణ శాస్త్రి, చింతా కృష్ణమూర్తి మొదలైన గురుపరంపర నృత్య ప్రయోగాలే అబ్బురపరిచాయి. ఇంకేముంది, సాఫ్ట్‌వేర్ కొలువులు వద్దనుకున్నారు. రాజీనామాలు సిద్ధం చేసుకున్నారు. అద్దాల ఆఫీసులో లాగాఫ్ అయిపోయి నృత్యాలయంలో లాగిన్ అయ్యారు. ఇక్కడ ఒత్తిడిలేదు. అనుక్షణం ఆనంద నర్తనమే. ఎవరో తరుముతున్నట్టు కీబోర్డుపై పరుగులు పెట్టిన వేళ్లు నాట్య ముద్రలతో మురిపిస్తున్నాయి. కంప్యూటర్ స్క్రీన్ కారణంగా అలసిపోయిన కళ్లు సువిశాలంగా విప్పారి నవరసాలు పలికిస్తున్నాయి. గంటల తరబడి కుర్చీలకు పరిమితమై బరువెక్కిపోయిన శరీరాలు నృత్య సాధనతో తీరైన ఆకృతిని పొందుతున్నాయి.



# కుల వృత్తులు కనుమరుగవుతున్నాయ్

పురాతన కాలం నుంచి పల్లెల్లో అనేకమంది కుల వృత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. కుల వృత్తుల జీవన విధానం కూడా విచ్ఛిన్నమైపోతుంది. కరువు కాటకాలు వచ్చి వర్షాలు కురవకపోవడంతో పంటలు పండకపోవడంతో కులవృత్తుల విధానంలో కూడా మార్పులు వచ్చాయి. రానూరానూ నూతన సాంస్కృతిక విధానంలో మార్పులు గతంలో కులవృత్తి వారు పొలం పనుల్లో సహాయం చేస్తూ వారికి కావాల్సిన పనిముట్లు తయారు చేసి ఇవ్వడమే కాకుండా రైతుల సంస్కృతిలో సామాజికపరంగా కూడా విడదీయలేని బాంధవ్యాలు కలిగి ఉంటారు. ఇదంతా ఒకప్పటి మాట.. ఇప్పుడు వేగంగా విస్తరిస్తున్న యాంత్రీకరణతో కులవృత్తులు కనుమరు గవుతున్నాయి. నేడు వారి జీవన విధానం దుర్భరంగా మారింది.

చైతన్యరథం

https://www.telugudesam.org/

ఆన్‌లైన్ రమ్మీ కారణంగా ఇప్పటివరకు 41 మంది చనిపోయారు. అయినా ఆ క్రీడను నిషేధించేందుకు గవర్నర్‌కు మనసు రావడం లేదు. ఇప్పటికైనా స్పందించాలి.
-అన్బుమణి రాందాస్, పీఎంకె అధ్యక్షుడు





# మూడు రాష్ట్రాల్లో నాయకత్వాల మార్పుపై బీజేపీ మల్లగుల్లాలు

ఎన్నికలు సమీపిస్తున్న మూడు రాష్ట్రాల్లో నాయకత్వ మార్పులు చేయాలని బీజేపీ యోచిస్తోంది. రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీసగఢ్ రాష్ట్రాలు ఈ ఏడాది చివరిలో ఎన్నికలకు వెళ్లనున్నాయి. రాజస్థాన్, చత్తీస్‌గఢ్‌ల్లో మాత్రం కాంగ్రెస్ అధికారంలో ఉంది.ఈ మూడు రాష్ట్రాల్లో పార్టీ నాయకత్వ మార్పు గురించి నరేంద్ర మోదీ నాయకత్వంలోని ప్రభుత్వం. పార్టీ స్పష్టమైన సంకేతాలు పంపించింది. ఈ ఏడాది అసెంబ్లీ ఎన్నికలకు మాత్రమే కాకుండా 2024 లోక్‌సభ ఎన్నికలకు కూడా సిద్ధం కావాలని కేంద్ర నాయకత్వం దృష్టి సారించడంతో మూడు రాష్ట్రాల్లోనూ తర్వాతి తరం నాయకులను ముందుకు తీసుకెళ్లే అవకాశం పెరిగిందని ఢిల్లీలోని పార్టీ అంతర్గత వర్గాలు తెలిపాయి. రెండు రోజుల పార్టీ జాతీయ కార్యవర్గ సమావేశం జనవరి 16-17 తేదీల్లో జరగనుంది. ఈ సమావేశాల్లో ఆయా రాష్ట్రాల ఎన్నికల వ్యూహంపై చర్చిస్తారు. నాయకత్వ మార్పు అంశంపై కూడా చర్చ ఉంటుందని పార్టీ కారిడార్లలో ప్రచారంలో ఉంది. మూడు రాష్ట్రాల్లో మధ్యప్రదేశ్‌లో మాత్రమే బీజేపీ అధికారంలో ఉంది. 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు అజేయంగా ఉండటానికి కాంగ్రెస్ నుంచి రాజస్థాన్, ఛత్తీసగఢ్‌లను కూడా తన ఖాతాలోకి తెచ్చుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని పార్టీ నిర్ణయించుకుంది. మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రిగా శివరాజ్ సింగ్ చౌహాన్ నాలుగోసారి బాధ్యతలు చేపట్టారు. రాజస్థాన్‌లో మాజీ ముఖ్యమంత్రి వసుంధర రాజే సింధియా రెండు దశాబ్దాలకు పైగా రాష్ట్ర బీజేపీని శాసిస్తున్నారు.

విషాదం

## జోడో యాత్రలో సంతోక్ సింగ్ ఆకస్మిక మృతి

భారత్ జోడో యాత్రలో పార్టీ ఎంపీ సంతోక్ సింగ్ చౌదరి శనివారం ఆకస్మికంగా మరణించారు. దాంతో రాహుల్ నిర్వహిస్తున్న భారత్ జోడోయాత్రలో కొన్ని మార్పులు చేస్తున్నట్లు పార్టీ నేతలు ప్రకటించారు. జోడో యాత్రలో పాల్గొంటున్న సంతోక్ సింగ్ గుండెనొప్పి కారణంగా ఆకస్మిక మృతి పట్ల కాంగ్రెస్ నేతలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.



అనారోగ్యం

## ఐపీఎల్ మాజీ చైర్మన్ లలిత్ మోదీకి అస్వస్థత

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) మాజీ ఛైర్మన్ లలిత్ మోదీ తీవ్ర అస్వస్థతతో బాధపడుతున్నారు. ఆయన కోవిడ్-19 ఇన్ఫెక్షన్, న్యుమోనియాతో బాధపడుతుండడంతో ఆసుపత్రికి తరలించారు. రెండు వారాల్లో రెండుసార్లు కోవిడ్-19 సోకిందని, న్యుమోనియా తీవ్రత హెచ్చిందని, దాంతో ఆసుపత్రిలో చేరినట్లు అప్‌డేట్‌ను పోస్ట్ చేశారు.



విషాదం

## శరద్ యాదవ్ అంత్యక్రియలు

సోషలిస్టు నేత, జేడీయూ మాజీ అధ్యక్షుడు శరద్ యాదవ్ అంత్యక్రియలు నర్మదాపురం జిల్లాలోని ఆయన పూర్వీకుల గ్రామం అంఖ్‌మౌలో శనివారం నిర్వహించారు. చార్టర్డ్ విమానంలో భౌతికకాయాన్ని మధ్యప్రదేశ్‌లోని హెూషంగాబాద్ జిల్లాలోని ఆయన స్వగ్రామం అంఖ్‌మౌకు తీసుకు వెళ్లారు. శరద్ యాదవ్‌కు అమిత్ షా, రాహుల్, ప్రముఖులు నివాళులర్పించారు.

నియంత్రణ లేక

## ద్వేషపూరిత ప్రసంగాలు ముప్పే: సుప్రీం కోర్టు ధర్మాసనం



ద్వేషపూరిత ప్రసంగాలు పూర్తి ముప్పేనని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. టీవీ వార్తల కంటెంట్‌పై నియంత్రణ లేకపోవడాన్ని తీవ్రంగా తప్పుపట్టింది. దేశంలో స్వేచ్ఛ, సమతుల్య సమాచార వ్యవస్థ కావాలని పేర్కొంది. ఈ రోజుల్లో ప్రతి ఒక్కటీ టీఆర్‌పీ (టెలివిజన్ రేటింగ్ పాయింట్)తో నడుస్తోందని సుప్రీం కోర్టు పేర్కొంది. ఇది ప్రింట్ మీడియాకు ఉన్నట్టుగా వార్తా ఛానెళ్ల కోసం ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా లేదని పేర్కొంది. దేశవ్యాప్తంగా విద్వేషపూరిత ప్రసంగాల ఘటనలను అరికట్టాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దాఖలైన పిటిషన్లపై విచారణ చేపట్టిన న్యాయమూర్తులు కేఎం జోసెఫ్, జస్టిస్ బీవీ నాగరత్నలతో కూడిన ధర్మాసనం పేర్కొంది.

నేరం

## లక్షద్వీప్ ఎంపీ మహ్మద్ ఫైజల్‌పై అనర్హత వేటు

హత్యాయత్నం కేసులో దోషిగా తేలిన లక్షద్వీప్ ఎంపీ మహ్మద్ ఫైజల్‌పై అనర్హత వేటు వేస్తూ లోక్‌సభ సెక్రటేరియట్ నోటిఫికేషన్ జారీ చేసింది. కవరత్తిలోని సెషన్స్ కోర్టు అతనిని దోషిగా నిర్ధారించి జనవరి 11 నుంచి ఫైజల్ లోక్‌సభ సభ్యత్వానికి అనర్హుడని ప్రకటించింది. ప్రజాప్రాతినిధ్య చట్టం, 1951లోని సెక్షన్ 8తో చదివిన భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 102 (ఎల్) (ఇ) నిబంధనల ప్రకారం ఈ నిర్ణయం తీసుకున్నారు. జనవరి 11 నుంచి ప్రజాప్రాతినిధ్య చట్టం 1951లోని సెక్షన్ 8 అనుసరించి ఆయనపై చర్య తీసుకుంటున్నట్లు పేర్కొంది.

చైతన్యరథం
https://www.telugudesam.org/

# ప్రపంచం



అమెరికాలో ఉంటున్న భారత సంతతి పౌరులు అగ్రరాజ్యంలో ఎటువంటి సమస్యలు సృష్టించరు. చట్టాలను గౌరవిస్తారు. అమెరికా జనాభాలో ఒక శాతం ఉన్నవీరంతా, పన్నుల్లో మాత్రం 6శాతం వాటా కలిగి ఉన్నారు. - రిచ్‌మెక్‌కార్మిక్, వైద్యుడు




LISTEN

భారత్ నిర్ణయం పాకిస్తాన్ నుండి బలమైన ప్రతిస్పందనను రేకెత్తించింది. ఇది దౌత్య సంబంధాలను తగ్గించింది. భారత రాయబారిని బహిష్కరించింది.

# పాత పల్లవినే ఎత్తుకున్న పాకిస్థాన్

## సమస్యలపై మూడో పక్షం జోక్యానికి వినతి

భారత్‌తో కశ్మీర్ సహా ఇతర తీవ్రత ఉన్న సమస్యలపై పాకిస్థాన్ మళ్లీ పాత పల్లవినే వల్లిస్తోంది. కశ్మీర్ సమస్యపై మూడో పక్షంతో సంబంధం లేదనే వైఖరిని పదేపదే భారత్ స్పష్టంచేస్తున్నా పాక్ మాత్రం మూడో పక్షం మంత్రాన్నే జపిస్తోంది. ఇందుకు కారణం పాకిస్థాన్‌లో ఆర్థికమాంద్యం విపరీతంగా పెరగడం. దేశంలో ఆకలి బాధల కేకలు వినిపిస్తుండడం. దేశంలో తాలిబన్ ఉగ్రవాదుల విశృంఖల దాడుల నేపథ్యంలో దిక్కుతోచని స్థితిలో ఉన్న పాలకులు మళ్లీ కశ్మీర్‌ను రెచ్చగొట్టడమే పనిగా పెట్టుకున్నారు. ఒకవైపు దేశంలో వరదలు సంభవించి ప్రజలు అనేక ఇక్కట్లనెదుర్కొంటుండగా ఆ సమస్యను పరిష్కరించే ఆర్థిక పరిస్థితులు కానరాని దుస్థితిలో పాక్ దేశ ప్రజల దృష్టిని మళ్లించేందుకు కశ్మీర్ అంశాన్ని ప్రస్తావిస్తున్నారు. అందులో భాగమే పాక్ విదేశాంగ కార్యాలయ ప్రతినిధి ముంతాజ్ జహ్రా బలోచ్ శుక్రవారం నాటి విలేకరుల సమావేశం. భారత్‌తో ఉన్న సంక్లిష్ట సమస్యల పరిష్కారంలో మూడవ పక్షం మధ్యవర్తిత్వాన్ని పాకిస్తాన్ స్వాగతిస్తుందని ఆమె పేర్కొన్నారు. వారంవారీ ప్రెస్ బ్రీఫింగ్ సందర్భంగా, రెండు పొరుగు దేశాల మధ్య మూడో పక్షం మధ్యవర్తిత్వం గురించి అడిగినప్పుడు ఈ వ్యాఖ్యలు చేశారు. కశ్మీర్‌తో సహా ప్రధాన సమస్యల పరిష్కారం కోసం భారత్‌తో చర్చలను సులభతరం చేయడంతో పాటు ఈ ప్రాంతంలో శాంతిని పెంపొందించడంలో అంతర్జాతీయ సమాజం పాత్ర పోషించడాన్ని తాము ఎల్లప్పుడూ స్వాగతిస్తున్నామని పాకిస్థాన్ శుక్రవారం తెలిపింది. కాశ్మీర్ సమస్యపై మూడవ పక్షం మధ్యవర్తిత్వాన్ని భారతదేశం గతంలో తిరస్కరించింది. కేంద్రపాలిత ప్రాంతం జమ్మూ కశ్మీర్, లడఖ్ కేంద్రపాలిత ప్రాంతం ఎల్లప్పుడూ భారతదేశంలో అంతర్భాగంగా విడదీయరాని భాగాలుగా ఉంటాయని భారత్ చేస్తున్న వాదనల్లో ఎన్నడూ వెనకడుగు వేయలేదు.

### పాక్ కొత్త ఆర్మీ చీఫ్‌కు అమెరికా అభినందన

పాకిస్థాన్ ఆర్మీ చీఫ్‌గా జనరల్ అసిమ్ మునీర్ నియమితులైనందుకు అమెరికా రక్షణ మంత్రి లాయిడ్ ఆస్టిన్ అభినందనలు తెలిపారు. రెండు దేశాల మధ్య సుదీర్ఘ రక్షణ భాగస్వామ్యం ఉందని పేర్కొన్నారు. పెంటగాన్ రీడౌట్ ప్రకారం, జనరల్ మునీర్‌ను ఆర్మీ స్టాఫ్ చీఫ్‌గా నియమించినందుకు ఆస్టిన్ అభినందించారు.. పరస్పర ఆసక్తి ఉన్న ప్రాంతాలతో పాటు ఇటీవలి ప్రాంతీయ పరిణామాలను చర్చించారు.

### బ్రెజిల్ అల్లర్లపై ఉన్నత న్యాయస్థానం విచారణ

దేశ రాజధానిలో జనవరి 8న జరిగిన అల్లర్లను ఎవరు ప్రేరేపించారనే దానిపై దర్యాప్తులో మాజీ అధ్యక్షుడు జైర్ బోల్సోనారో సహా, బాధ్యులను విచారించేందుకు బ్రెజిల్ ఉన్నత న్యాయస్థానం అంగీకరించింది. ఈ అల్లర్లలో అధ్యక్ష భవనంపైనే కాకుండా న్యాయస్థానంపై కూడా కొందరు దుండగులు దాడులకు పాల్పడడమే కాకుండా ఫర్నీచర్ ధ్వంసం చేశారు. ఈ దుండగులకు కొంతమంది సైనికులు సహకరించారని ప్రస్తుత అధ్యక్షుడు లూలా ఆరోపించారు.



పన్ను ఎగవేత కేసులో ట్రంప్ ఆర్గనైజేషన్‌కు 1.6 మిలియన్ డాలర్ల జరిమానా విధించారు. మాజీ ప్రెసిడెంట్ లియదని ఆయన తెలిపారు. న్యూయార్క్ న్యాయమూర్తి శుక్రవారం పన్ను మోసానికి పాల్పడినందుకు డోనాల్డ్ ట్రంప్ కుటుంబ వ్యాపారానికి గరిష్టంగా 1.6 మిలియన్ల జరిమానా విధించబడింది. వీసెల్‌బర్గ్‌కు ఐదు నెలల జైలు శిక్ష విధించబడింది.

కదలిక

### రుమేనియాకు అమెరికా విమానాలు

రష్యా కదలికలను ట్రాక్ చేయడానికి అమెరికా రొమేనియాకు విమానాలను పంపనున్నది. నాటో సభ్యదేశమైన రొమేనియా సరిహద్దులో ఉన్న ఉక్రెయిన్‌ను రష్యా ఆక్రమించినప్పటి నుంచి పాశ్చాత్య సైనిక కూటమి ఈ ప్రాంతంలో తన ఉనికిని బలోపేతం చేసుకుంది.



కట్టడి

### తాలిబన్లను కట్టడి చేయాలి: ఐరాసకు అమెరికా సూచన

ఆఫ్ఘనిస్థాన్‌లో మహిళలపై కొనసాగుతున్న నిషేధాలపై స్పందించాలని ఐక్యరాజ్యసమితిని అమెరికా కోరింది. 2021 ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి రహస్య సమావేశం తరువాత సహాయక బృందాల్లో పనిచేసే మహిళలు లేదా విశ్వవిద్యాలయాలు, ఉన్నత పాఠశాలలకు హాజరుకావడంపై నిషేధాన్ని తిప్పికొట్టాలని తాలిబాన్ అధికారులకు పిలుపునిచ్చే తీర్మానాన్ని ఆమోదించడానికి అమెరికా భద్రతా మండలి దృష్టికి తెచ్చిందని దౌత్యవేత్తలు తెలిపారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

# చిత్రం



'ఆర్ఆర్ఆర్‌లోని 'కొమురం భీముడో' పాటలో ఎన్టీఆర్ నటన నా ఆల్ టైం ఫేవరేట్. ఎన్టీఆర్ ఒక కంటి నొస మీద కెమెరా పెడితే ఆ ఒక్క కంటి నొసతో యాక్టింగ్ చేయగలడు. ఎన్టీఆర్ అంత టాలెంటెడ్'

– రాజమౌళి, డైరెక్టర్





3

'కేజీయఫ్ చాప్టర్3' కోసం 2025 వరకు ఎదురుచూడాల్సిందేనని అంటున్నాయి సినీవర్గాలు. దీనికి సంబంధించి ఓ వార్త నెట్టింట చక్కర్లు కొడుతుంది.



## చిత్ర నిర్మాణంలోకి అడుగుపెడుతున్న కీర్తి సురేశ్?

కీర్తి సురేశ్ చిత్ర నిర్మాణంలోకి అడుగు పెడుతోందన్న సరికొత్త ప్రచారం సినీ వర్గాల్లో జోరుగా సాగుతోంది. ప్రస్తుతం చిరంజీవితో కలిసి 'భోళాశంకర్', నానితో కలిసి 'దసరా' సినిమాల్లో నటిస్తూ, చేతినిండా సినిమాలతో బిజీబిజీగా గడుపుతోంది. కథానాయికగా ఇన్ని సినిమాలు చేస్తున్న కీర్తి ఇప్పుడు కొత్త అడుగులు వేసే సాహసం చేస్తుందా అనేదే ప్రశ్న. ఆమె సన్నిహితులు మాత్రం నిర్మాణానికి సంబంధించిన ప్రణాళికలేవీ లేవంటున్నారు. ఒకవేళ ఈ ఆలోచన వస్తే చిత్ర నిర్మాణం ఆమెకి కొత్తేమీ కాదంటున్నారు. కీర్తి మాత్రం కథల కోసం అన్వేషణ సాగిస్తున్నట్టు తెలుస్తోంది. కీర్తి తండ్రి సురేశ్ కుమార్ మలయాళంలో పలు చిత్రాలు నిర్మించారు. మరి భవిష్యత్తులో తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ చిత్ర నిర్మాణంలోనూ ఓ చేయి వేస్తారేమో చూడాలి.

## బాలయ్య అభిమానుల రచ్చ, యూఎస్‌లో షో నిలిపివేత !

బాలకృష్ణ ద్విపాత్రాభినయంలో నటించిన సినిమా వీరసింహారెడ్డి. గోపిచంద్ ఈ సినిమాకు దర్శకత్వం వహించాడు. కేవలం అడ్వాన్స్ బుకింగ్స్‌తోనే హాఫ్ మిలియన్ డాలర్ మార్కును టచ్ చేసి యూఎస్‌లో సరికొత్త రికార్డు సృష్టించింది. కాగా అమెరికాలోని ఓ థియేటర్‌లో బాలయ్య అభిమానులు చేసిన రచ్చ వివాదానికి దారి తీసింది. షో మొదలవ్వగానే ఫ్యాన్స్ థియేటర్ మొత్తం కాగితాలతో నింపేస్తూ నానా హంగామా చేశారు. అభిమానుల రచ్చ భరించలేక థియేటర్ యాజమాన్యం అర్ధాంతరంగా షోను ఆపేసింది. అంతటితో ఆగకుండా అభిమానులను థియేటర్‌లో నుంచి బయటకు పంపేసింది. ప్రస్తుతం ఆ వీడియో నెట్టింట వైరల్‌గా మారింది.

# క్రీడలు

భారత్, న్యూజిలాండ్ మధ్య తొలి వన్డే మ్యాచ్ జనవరి 18న జరగనుంది.




## ఆఫ్ఘనిస్తాన్‌తో వన్డే సిరీస్‌ను బహిష్కరించిన ఆస్ట్రేలియా

ఈ ఏడాది మార్చిలో ఆఫ్ఘనిస్తాన్‌తో జరగాల్సిన వన్డే సిరీస్ నుంచి ఆస్ట్రేలియా తప్పుకున్నది. ఈ విషయాన్ని క్రికెట్ ఆస్ట్రేలియా వెల్లడించింది. మహిళలు, అమ్మాయిల విద్య, ఉద్యోగాలపై తాలిబన్ ఆంక్షలు విధించిన నేపథ్యంలో ఆ వన్డే సిరీస్‌ను బహిష్కరిస్తున్నట్లు క్రికెట్ ఆస్ట్రేలియా పేర్కొన్నది. ఐసీసీ వన్డే సూపర్ లీగ్ పాయింట్లను కోల్పోతున్నట్లు ఆస్ట్రేలియా చెప్పింది. ఆఫ్ఘనిస్తాన్‌లో మహిళలు, బాలికల విద్య గురించి ఆ దేశ క్రికెట్ బోర్డుతో సంప్రదింపులు జరపనున్నట్లు క్రికెట్ ఆస్ట్రేలియా తెలిపింది.

### నేటి మ్యాచ్‌లు

ఆస్ట్రేలియా ఉమెన్ x పాకిస్థాన్ ఉమెన్
(సా.5.35 నుంచి)

## భారత్‌లో విజయం కోసం డాక్యుమెంటరీలో ఆస్ట్రేలియా వ్యూహాలు




భారత్‌లో టెస్టు సిరీస్ విజయంతో సుదీర్ఘ నిరీక్షణకు తెరదించాలనే లక్ష్యంతో ఉన్న ఆస్ట్రేలియా ఆ దిశగా సన్నద్ధమవుతోంది. చివరగా 19 ఏళ్ల క్రితం 2004లో భారత్‌లో కంగారూ జట్టు టెస్టు సిరీస్ గెలిచింది. వచ్చే నెల ఆరంభం కానున్న బోర్డర్- గావస్కర్ ట్రోఫీలో భాగంగా నాలుగు టెస్టుల్లో టీమ్ఇండియా, ఆసీస్ తలపడనున్నాయి. తొలి టెస్టు ఫిబ్రవరి 9న మొదలవుతుంది. ఈ నేపథ్యంలో భారత్‌లో టెస్టు విజయం కోసం ఆస్ట్రేలియా కసరత్తులపై 'ది టెస్టు' రెండో సీజన్ పేరుతో డాక్యుమెంటరీ రూపొందించారు. ఇందులో ఆసీస్ ప్రస్తుత టెస్టు కెప్టెన్ కమిన్స్ 2004 టెస్టు విజయాన్ని గుర్తు చేసుకున్నాడు. "అప్పటి (2004) ఆసీస్ టెస్టు జట్టు భారత్‌లో గెలిచింది. ఇంగ్లాండ్‌లో నెగ్గింది. ప్రపంచంలో ఎక్కడి వెళ్లినా ఆ జట్టు అక్కడి పరిస్థితులకు అలవాటు పడింది. అత్యుత్తమ ప్రమాణాలు నెలకొల్పింది. ఇప్పుడు భారత్‌లో టెస్టు విజయమే మా లక్ష్యం. ఆసీస్‌లో అయితే కొత్తబంతి అందుబాటులో ఉన్నప్పుడు ఫీల్డింగ్‌ను దగ్గరగా మోహరించి వికెట్లు పడగొట్టేందుకు ప్రయత్నిస్తాం. కానీ భారత్ లాంటి ఉపఖండం పిచ్‌లపై పరిస్థితి ఇందుకు పూర్తి వ్యతిరేకంగా ఉంటుంది. కొత్త బంతితో ఎలాంటి ప్రయోజనం పొందలేం. అందుకే ఫీల్డింగ్‌ను దూరం పెట్టి పరుగులు ఆపడంపై దృష్టి పెట్టాలి. బంతి పాతబడి రివర్స్ స్వింగ్ అయ్యేంత వరకూ ఎదురు చూడాల్సిందే. అప్పుడు అవకాశాన్ని ఉపయోగించుకుని వికెట్లు తీయాలి" అని అతను పేర్కొన్నాడు.

## తెలంగాణ

బంగారు తెలంగాణాలో ఆడపిల్లలకే కాదు, నిండు బాలింతలకీ రక్షణ కరువైంది. ప్రభుత్వ ఆసుపత్రిలో మృతి చెందిన బాలింతల పక్షాన టీడీపి పోరాడుతుంది.

– జ్యోత్స్న తిరునగరి, టీడీపి జాతీయ అధికార ప్రతినిధి



వసంతాల తెలుగుదేశం

# తెలంగాణలో టిడిపి పునర్నిర్మాణం

తెలంగాణలో తెలుగుదేశం పార్టీ కమిటీలు అన్నింటినీ పునర్వ్యవస్థీకరించనున్నట్లు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ వెల్లడించారు. పార్టీ, అనుబంధ విభాగాల కమిటీలు అన్నింటిలో సామాజిక సమతుల్యత పాటిస్తామని చెప్పారు. బిసిలు, యువత, మహిళలకు అత్యధిక ప్రాధాన్యత వుంటుందన్నారు. నూతన కమిటీల నియామకం అనంతరం ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై క్షేత్రస్థాయి నుంచి ఉద్యమాలు నిర్వహించేందుకు టిడిపి ప్రణాళిక రచిస్తోంది. ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా పార్టీని వీడకుండా కొనసాగుతున్న నాయకులకు తిరిగి క్రియాశీలం చేసే దిశగా కార్యాచరణ రూపొందిస్తున్నారు. ప్రస్తుత పరిస్థితులలో పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి పాటుపడాల్సిన అవసరం, బాధ్యత టిడిపి పై వున్నదని కాసాని అభిప్రాయపడ్డారు.





## బిసి అజెండాతో తెలంగాణ టిడిపి వ్యూహం

తెలంగాణలో తెలుగుదేశం పార్టీ పూర్వవైభవం దిశగా పయనిస్తున్నది. పార్టీ రూపొందించిన బిసి అజెండా రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తోంది. బిసిలకు ఇప్పటి వరకు నిర్లక్ష్యానికి గురయిన, సరైన ప్రాతినిథ్యం లభించని కులాలకు టిడిపిలో భాగస్వామ్యం కల్పించాలని నిర్ణయించారు. తెలంగాణలో బలమైన బిసి సామాజికవర్గానికి చెందిన కాసాని జ్ఞానేశ్వర్ కు పార్టీ పగ్గాలు అప్పగించటం ద్వారా టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు వ్యూహాత్మకంగా వ్యవహరించారు. కాసాని సైతం అదే రీతిలో దూసుకు పోతున్నారు. ప్రతి గ్రామంలోనూ దాదాపు 12 రకాల చేతివృత్తులు చేసేవారు జీవనం సాగిస్తున్నారు. వారంతా బిసి లేదా ఎస్సీ వర్గాలకు చెందిన వారే. ఈ విధంగా చేతివృత్తులు సాగిస్తున్న 12 కులాలలో చాలావరకు నిర్లక్ష్యానికి గురయ్యాయి. వారికి రాజకీయ భాగస్వామ్యం కల్పించటం ద్వారా ఆయా కులాల అభ్యున్నతికి బాటలు వేయాలన్నదే టిడిపి ఆకాంక్ష గా వున్నది. దానిలో భాగంగానే మొట్ట మొదటిసారిగా తెలంగాణలో నాయీ బ్రాహ్మణులకు టిడిపి టిక్కెట్ ఇవ్వనున్నట్లు కాసాని ప్రకటించారు. అదేవిధంగా మొత్తం 12 కులాలకు చట్టసభలలో ప్రాతినిథ్యం కల్పించాలన్నదే టిడిపి ధ్యేయమని కాసాని వెల్లడించారు. ఆయా కులసంఘాలు సమర్థుడైన అభ్యర్థిని సూచించాలన్నారు. వారిని ఎన్నికలలో గెలిపించుకోవలసిన బాధ్యత ఆ సంఘాల పైనే వుంటుందన్నారు.

### సంక్షిప్తం

**అజండా**

ఎన్టీఆర్ స్ఫూర్తితో బిసిల అభివృద్ధి అజండాగా టిడిపిని పున:నిర్మాణం చేయనున్నట్లు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ తెలిపారు. రానున్న ఎన్నికల్లో ప్రతి కులానికి ఒక సీటు కేటాయిస్తామని చెప్పారు.

**టిడిపి సభ**

ఫిబ్రవరి 12 లేదా 13 తేదిలలో నిజామాబాద్‌లో భారీ ఎత్తున టిడిపి సభ నిర్వహించనున్నట్లు కాసాని తెలిపారు. ఖమ్మంలో జరిగిన సభను మించిన రీతిలో నిజామాబాద్ సభ నిర్వహిస్తామన్నారు.

**సామాజికి న్యాయం**

తెలంగాణ ప్రాంతంలో రాజకీయంగా సామాజిక న్యాయం తీసుకువచ్చినందునే బిసి, ఎస్సీ, ఎస్టీ నాయకులు ఉన్నతస్థాయికి చేరి రాజ్యాధికారంలో భాగస్వాములు అయినట్లు కాసాని తెలిపారు.

### బస్సుయాత్ర

తెలంగాణలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బస్సు యాత్ర చేపట్టాలని నిర్ణయించారు. గతంలో టిడిపి హయాంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కరపత్రాల ద్వారా ఇంటింటికీ పంపిణీ చేసే విధంగా కార్యాచరణ రూపొందించారు. గతంలో గ్రామగ్రామాన వున్న టిడిపి శ్రేణులను క్రియాశీలం చేయుటమే బస్సు యాత్ర ప్రధానోద్దేశమని టడిపి నేతలు తెలిపారు.



LISTEN

భోగి పండుగ సందర్భంగా నారావారిపల్లెలో శనివారం వేదపండితుల ఆశీర్వాదం తీసుకుంటున్న తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు.

శుభాకాంక్షలు

## రావులకు శుభాకాంక్షలు : టిటిడిపి నేతలు



హైదరాబాద్‌లోని హైదర్ గూడ ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డిని పలువురు టిడిపి నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి అచ్చంపేట నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ టి.మోపతయ్య టిటిడిపి రాష్ట్ర కార్యదర్శి పి.సుధాకర్ నాయుడు లతో పాటు కొల్లాపూర్ నియోజక వర్గంకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు రావులకు శుభాకాంక్షలు తెలిపి సత్కరించారు.

సంక్రాంతి

## టిటిడిపిలో సంక్రాంతి శోభ

తెలంగాణ టిడిపిలో సంక్రాంతికి నూతనోత్సాహం నెలకొంది. దీర్ఘ కాలం తర్వాత పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు టిడిపి వైపు ఆకర్షితులు అవుతున్నారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ అందరికీ అందుబాటులో వుండటంతో పార్టీ కార్యక్రమాలు ప్రణాళికాబద్ధంగా సాగుతున్నాయి. సంక్రాంతి అనంతరం టిడిపిలో పెద్ద ఎత్తున చేరికలు వుండగలవని భావిస్తున్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



# నారావారిపల్లెలో సంక్రాంతి శోభ

సంక్రాంతి సందర్భంగా నారావారిపల్లె పండుగ శోభను సంతరించుకున్నది. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు. ఏటా సంక్రాంతి పండుగకు కుటుంబ సభ్యులతో కలసి నారావారిపల్లెకు వెళ్ళటం ఆనవాయితీ. ఈ ఏడాది అదే ఆనవాయితీ కొనసాగించారు. చంద్రబాబు రాకతో ఊరంతా పండుగ వాతావరణం ఏర్పడింది. చంద్రబాబుతో పాటు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, వియ్యంకుడు అయిన హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణలు నారావారిపల్లెకు చేరుకున్నారు. భోగి పర్వదినాన్ని పురస్కరించుకొని వారంతా శనివారం ఉదయమే భోగిమంటలు వేశారు. పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు వచ్చి చంద్రబాబును కలిశారు. వారందరికీ చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు.















